క్లుప్తంగా

అలరించిన బ్రహ్మంగారి నాటక ప్రదర్శన



బ్రహ్మంగారి నాటక ప్రదర్శనలో కళాకారులు

జగిత్యాలటౌన్ : శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నాటక కళామండలి ఆధ్వర్యంలో జగిత్యాల అంగడిబజార్‌లో గురువారం ప్రదర్శించిన బ్రహ్మంగారి నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. నాటకాన్ని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బోగ శ్రావణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమ నిర్వాహకులు వంగల భాస్కర్, టీవీ సత్యం, టీవీ సూర్యం, సంకోజి వెంకటరమణ, కొత్తూరి మహేశ్‌కుమార్, ఎన్నం కిషన్‌రెడ్డి, రాజు తదితరులున్నారు.

ఘనంగా పౌర్ణమి వేడుకలు



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మల్యాల: మండల కేంద్రంలోని శ్రీ దత్తసాయి ఆలయంలో గురువారం పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయినాథుడిని ప్రత్యేకంగా అలంకరించి, అర్చకుడు రోహిత్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

పెగడపల్లి : మండల కేంద్రంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన ఆర్‌ఆర్ పీపీఎల్ క్రికెట్ టోర్నీని గురువారం నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి 50 వరకు జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని సూచించారు. సర్పంచ్ మేర్గు శ్రీనివాస్, నాయకులు కరుణాకర్‌రావు, స్వామి, ప్రవీణ్‌రావు, నిర్వహకులు రాజశేఖర్, సిద్ధూ, కమలాకర్, కార్తీక్, ఆర్‌ఆర్ సభ్యులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



మామిడి ఆంజనేయులు

రాయికల్: రాయికల్ గుడేటిరెడ్డి యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మామిడి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా సురకంటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సురకంటి రాజారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా నోముల చిన్న రాజేందర్, కోశాధికారిగా నాగులపల్లి జైహింద్‌రెడ్డి ఎన్నికయ్యారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల రూరల్ : మండలంలోని లక్ష్మీపూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా లక్ష్మీపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఏఈ సుందర్ తెలిపారు. లక్ష్మీపూర్, జాబితాపూర్, ధర్మారం, తిమ్మాపూర్, రఘురాముల కోట గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

మల్లాపూర్ : మల్లాపూర్ గిరిజన మినీ గురుకుల బాలికల పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ బి.వినోద ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతి(ఇంగ్లిష్ మీడియం)–30 సీట్లు, 2వ తరగతి 3 సీట్లు ఖాళీలుగా ఉన్నాయి. 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, బోనాఫైడ్, ఆధార్‌కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో మే 4లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 944 1859083కు నెంబర్లలో సంప్రదించాలన్నారు.

రాయికల్ : ఒడ్డె లింగాపూర్‌లోని ఎస్టీ మినీ గురుకుల పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. 1వ తరగతిలో 30, 5వ తరగతిలో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఇంగ్లిష్ మీడియంలో సీబీఎస్సీ సిలబస్‌లో విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యార్థినులు మే 4లోపు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 965 2141962 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

కొండగట్టులో భక్తుల సందడి



ఆలయ ఆవరణలో భక్తుల రద్దీ

కొండగట్టులో గురువారం రాత్రి భక్తుల రద్దీ నెలకొంది. పౌర్ణమి కావడంతో బుధవారం అంతంతమాత్రంగా వచ్చిన భక్తులు గురువారం రాత్రి పోటెత్తారు. ఎటు చూసినా కాషాయమయమై కనిపించింది. సుమారు 3 నుంచి 4 నాలుగు గంటలపాటు దర్శనం కోసం క్యూలైన్‌లో నిల్చున్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం కల్యాణకట్ట వద్ద మాల విరమణ చేశారు. జయంతి సందర్భంగా వచ్చిన భక్తులతో ఘాట్ రోడ్డు కొండ పరిసరాలు కిక్కిరిశాయి. –కొండగట్టు



కొండకు వస్తున్న హనుమాన్ భక్తులు



ఘాట్ రోడ్డుపై సేద తీరుతున్న భక్తులు



క్యూలైన్‌లో దీక్షాపరులు



ఆలయ పరిసరాల్లో హనుమాన్ భక్తులు

ఘనంగా హనుమాన్ జయంతి



బతికపల్లిలో పూజల్లో పాల్గొన్న మంత్రి ఈశ్వర్



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల రూరల్/ పెగడపల్లి/గొల్లపల్లి రాయికల్/ కథలాపూర్/ఇబ్రహీంపట్నం మెట్‌పల్లి/మల్యాల/ వెల్గటూర్/కోరుట్ల/జగిత్యాల టౌన్: జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల నియోజకవర్గాల్లో హనుమాన్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, సంజయ్‌కుమార్, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. జై శ్రీరామ్, జై హనుమాన్ కీ.. నామ స్మరణలతో ఆలయాలు మార్మోగాయి.



హనుమాన్ దీక్షాపరులకు చాలీసా పంపిణీ చేస్తున్న సిబ్బంది

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేసిన టెన్త్ విద్యార్థులు

మల్లాపూర్ : తరగతి పరీక్ష పేపర్ల లీకేజీ వ్యవహారంలో బండి సంజయ్‌ని శిక్షించాలని ఎస్సెస్సీ విద్యార్థులు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని రాఘవపేటలో ఎస్సెస్సీ పరీక్ష కేంద్రం వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మను విద్యార్థులు దహనం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న పదో తరగతి విద్యార్థులు

దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ

మల్లాపూర్ : ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని వైస్ ఎంపీపీ గౌరు నాగేష్ అన్నారు. మండలంలోని ముత్యంపేటలో మర్రైపల్లి రేవంత్ స్మారకార్థం గల్లీబాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజల గుర్తింపు పొందాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చింతల రమేశ్, నాయకులు బొల్లం పవన్‌కుమార్, గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు తేలు సాయి, శివ, సుధీర్, చాణక్య తదితరులు పాల్గొన్నారు.

రాగిజావ వితరణ



రాగిజావ పంపిణీ చేస్తున్న మహేందర్ రెడ్డి

పెగడపల్లి: విద్యార్థులకు నిత్యం రాగిజావ వితరణ చేయడం అభినందనీయమని సర్పంచ్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నంచర్ల ప్రాథమిక, జడ్పీ పాఠశాల విద్యార్థులకు శ్రీసత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ నుంచి గురువారం రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగిజావతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను సద్వినియోగం చేసుకోవాలి

గొల్లపల్లి: మండలంలోని రంఘదాముని‌పల్లి, అగ్గిమల్ల గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ నక్క శంకర్, జెడ్పీటీసీ జలేందర్ ప్రారంభించారు. కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు, పీఏసీఎస్ చైర్మన్లు రాజసుమన్ రావు, వెంకట మాధవరావు. సర్పంచ్‌లు కొన్న హన్మంత రెడ్డి, కొక్కు లచ్చవ్వ, వైద్యురాలు పర్వానా, సీహెచ్‌వో మహేంధర్ రెడ్డి, హెచ్‌వి తార, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

అయిలాపూర్‌లో..

కోరుట్ల రూరల్: అయిలాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పిడుగు రాధా–సందయ్య ప్రారంభించారు. ఈనెల 22 వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కంటి రీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బోడ గంగాదర్, మెడికల్ ఆఫీసర్ సమీన, ఉపసర్పంచ్ అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కంటి ఆపరేషన్ కోసం రేకుర్తికి తరలిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

బ్రాహ్మణ సంఘం భవనంలో..

ధర్మపురి : పట్టణంలోని బ్రాహ్మణ సంఘం భవనంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మండల లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో రేకుర్తి ఆస్పత్రి కరీంనగర్ వారి సహకారంతో నిర్వహించగా 40 మందిని ఆపరేషన్ నిమిత్తం రేకుర్తికి తరలించారు. అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ, కార్యదర్శి పైడి మారుతి, రాంకిషన్, జక్కు రవీందర్ పాల్గొన్నారు.

8న కాన్షీరాం విగ్రహావిష్కరణ

ఇబ్రహీంపట్నం : రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండలం సుద్దాలలో ఈ నెల 8న కాన్షీరాం విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి గుజ్జెరి ప్రకాశ్ తెలిపారు. కార్యక్రమానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరుకానున్నారని, నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బహుజనులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. బీఎస్పీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల లక్ష్మణ్ ఉన్నారు.

‘శేఖర్ కుటుంబాన్ని ఆదుకుంటాం’

సారంగాపూర్: శేఖర్ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సతీమణి జమునారెడ్డి అన్నారు. బీర్‌పూర్ మండలం మంగేళ గ్రామానికి చెందిన వెద్మ శేఖర్ శామీర్‌పేటలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతిచెందిన విషయం తెలిసిందే. గురువారం శేఖర్ అంత్యక్రియలు మంగేళలో నిర్వహించగా జమునారెడ్డి హాజరయ్యారు. మృతుడి భార్య రాజేశ్వరి, పిల్లలు సాయిచరణ్ (11), సాత్విక (8) పూర్తి బాధ్యత తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె హామీఇచ్చారు. ఇక్కడ ఎంపీపీ మసర్తి రమేశ్, వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్‌రావు, సర్పంచ్ చుంచు శారద, బిజేపీ సీనియర్ నాయకుడు నారపాక అశోక్, తదితరులున్నారు.

అబుదాబీలో కొల్వాయి సేవాబృందం ఏర్పాటు

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన యువకులు అబుదాబీలో కొల్వాయి సేవా బృందాన్ని గురువారం ప్రారంభించారు. దాదాపు 25 మంది సభ్యులతో ఏర్పడిన ఈ యువకుల బృందం పలు గ్రామాల్లో ఎవరైనా ఆపదలో ఉంటే తమ వంతుగా సాయం చేయాలని తీర్మానించుకున్నారు. గొల్లపల్లి మండలం రంగధాముని‌పల్లెలో రాగల్ల తిరుపతికి రిత్విక్ (6), విరాట్ (1) పిల్లలు ఉన్నారు. రిత్విక్‌కు ఇటీవల క్యాన్సర్ బారినపడగా చికిత్స కోసం తమవంతు సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. గురువారం రూ.5వేలు పంపించారు. మరింత సాయం అందిస్తామని బృందం సభ్యులు హామీ ఇచ్చారు.

రేపు, ఎల్లుండి నీటి సరఫరాలో అంతరాయం

కోరుట్ల : పట్టణంలో ఈనెల 8,9 తేదీల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని మున్సిపల్ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ రోడ్డు ఫిల్టర్ బెడ్ వద్ద పైప్‌లైన్ గేట్ వాల్వ్ మరమ్మతుల దృష్ట్యా నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

ప్రత్యేక రాష్ట్రంలోనే గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ధర్మనాయక్ తండాలో సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సారంగాపూర్: ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణలోని పల్లెలకు మహర్దశతో పాటు అభివృద్ధిలో దూసుకెళ్తున్నాయని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మీరు నేను కార్యక్రమంలో భాగంగా లక్ష్మీదేవిపల్లి, ధర్మనాయక్‌తండా గ్రామాల్లో పర్యటించారు. బుధవారం రాత్రి మీరు నేను కార్యక్రమంలో భాగంగా లక్ష్మీదేవిపల్లిలో పల్లెనిద్ర చేసి అక్కడే బస చేశారు. గురువారం ఉదయం రెండు గ్రామాల్లోని పలు కాలనీల్లో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధర్మనాయక్‌తండాలో రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులు, పోచంపేట నుంచి బాలేపల్లి వరకు రూ. 53 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, సారంగాపూర్‌లో రూ.35 లక్షలతో ఒడ్డెరకాలనీ సమీపంలోని బతుకమ్మ వాగుపై నిర్మించే వంతెన పనులకు భూమి పూజచేశారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ కోల జమున, జెడ్పీటీసీ మేడిపల్లి మనోహర్‌రెడ్డి, సర్పంచులు భూక్య సంతోష్, పల్లికొండ రమేశ్, గుర్రాల రాజేందర్ రెడ్డి, విండో చైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి తోడేటి శేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ధర్మపురి : జైనా నుంచి దొంతాపూర్ వరకు డబుల్ రోడ్డు కోసం రూ.30 కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తంచేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మండలంలోని జైనా, దొంతాపూర్ గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. సర్పంచులు రాంచందర్ రావు, మహేశ్, లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ రాంటెంకి చందన, నాయకులు ప్రేమ్‌చందర్ రావు, సొల్ల నరేశ్, రాంటెంకి గణపతి, ఎర్ర మోహన్ తదితరులున్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న ప్రజాప్రతినిధులు

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

కథలాపూర్: యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, యువత విద్యావంతులైతే పల్లెలు పట్టణాలు అభివృద్ధి బాటలో ఉంటాయని ఆద్య గోలి ఫౌండేషన్ చైర్మన్, వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత గోలి మోహన్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఊట్‌పల్లి, భూషణరావుపేట, కథలాపూర్, సిరికొండ గ్రామాల్లో ఆయన పర్యటించారు. అన్నదానం కోసం నిర్వాహకులకు బియ్యం అందించారు. ఆయా సమావేశాల్లో ఆయన మాట్లాడారు. యువత ఉన్నత చదువులు చదివి ఉపాధి రంగాల్లో రాణించాలన్నారు. యువత, రైతుల అభివృద్ధికి తన వంతుగా సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం భూమారెడ్డి, గసికంటి వేణు, ఏలేటి మారుతి, మాధవరెడ్డి, మామిడి పెల్లి లింగారెడ్డి, గడ్డం రాజేశ్వర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గోలి మోహన్

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



మహిళా సంఘాలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి: ప్రభుత్వం అందజేస్తున్న రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సూచించారు. పట్టణంలో వీఆర్ఎం గార్డెన్‌లో గురువారం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. 2882 సంఘాలకు గాను రూ.4.84కోట్లు మంజూరు కాగా చెక్కులను ఎమ్మెల్యే సభ్యులకు అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాల అభ్యున్నతికి అన్ని విధాలా సహకారరం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ లక్ష్మీనారాయణ, అడిషనల్ పీడీ సుధీర్, ఎంపీపీ మారు సాయిరెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి, నియోజకవర్గాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఆవిర్భావ ఆవశ్యకతను పలువురు వివరించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని వారు పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలన్నారు. –సాక్షి నెట్‌వర్క్



జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు



గోపులాపూర్‌లోవేడుకల్లో పాల్గొన్న నాయకులు



ఇబ్రహీంపట్నంలో...

ప్రముఖుల నివాళి



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సంజయ్



ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



రామగుండం సీపీ రెమా రాజేశ్వరి



పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

మెట్‌పల్లి: మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రామ్‌లుకు గురువారం పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. పట్టణంలో ఆయన భౌతికకాయాన్ని ఎమ్మెల్యేలు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, సంజయ్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, జగిత్యాల జెడ్పీ వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నియోజకవర్గానికి చెందిన పలు పార్టీల నాయకులు నివాళులర్పించారు.

జగిత్యాల: ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గురువారం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.